# యుద్ధకాండము

# శాంతిపర్వమెప్పుడు?

శ్రీ గౌతమీ గ్రంథాలయము

గరిమెళ్ల సత్యనారాయణ

యుద్ధము ప్రారంభమై ఒక సంవత్సరము గడచినది. పోలండు, ఫిన్లండు, నార్వే, హాలండు, బెల్జియము మొదలైన దేశములు చటపట మూడు మాసములలో ఎగిరిపోయి నాజీదావానలమునకు గురియైనవి. ఫ్రాన్సు పదిహేను రోజులు తటపటాయించి నాజీలకు శరణాగతమైనది. ఈ ఘోరశత్రువు నెదిరించుటకై ఇంగ్లాండు ఏకాకిగా నిలచినది.

ఇంగ్లాండు చిన్న దేశమైతేనేమిగాక, ఈ దీర్ఘ యుద్ధమునకు తగిన సన్నాహములను జర్మనీ వలె తొలినుండియు చేసుకొనక పరామరిక చెందినంత మాత్రముననేమిగాక! యుద్ధములలో తుదకు విజయమును గూర్చునది కేవలము ఆయుధ సామగ్రికాదు. ఆయుధ సామగ్రి, తగలపెట్లగా తగలపెట్టగా యెప్పటికైనను కరవుపట్టు పోవలసినది. ఏజాతికైనను తరగని సామగ్రి ధైర్యసంపద, దీక్ష, మగటిమి, పరాభవ మంగీకరింపనొల్లని ప్రతిజ్ఞ—ఈ మొదలైన సుగుణములు. శాంతిసమయములయందు ఇట్టి ప్రజ్ఞ లే దేశమునకు కలవో ఏ దేశమునకు లేవో చెప్పజాలము. ఘోరమగు యుద్ధసమయమే ఇట్టి సుగుణము లేజాతియందైనను గలవని ప్రకటింపగల సమర్థమైనది.

## బ్రిటిషువారి విశ్వాసము

ఇంగ్లీషు జాతిలో పై సుగుణములు వట్టిపోలేదని ఈ యుద్ధము రుజువుచేసినది. ఇంగ్లాండుకు పెద్ద సామ్రాజ్యమున్నమాట నిజమే. కో అని పిలచేటప్పటికి లక్షలకొలది జనులు సైనికులుగాను, కోట్లకొలది ధనము ఖర్చులకుగాను వలుకుననుమాటయు నిజమే. బ్రిటిషు సామ్రాజ్యమే పతితమైతే తరువాతవంతు అమెరికాది కనుక, అమెరికా తన సర్వస్వమును ధారపోసుకొని యైనను బ్రిటిషు సామ్రాజ్యమునకు మద్దత్తు చేయునన్న విశ్వాసము బ్రిటిషువారికున్న మాటయు నిజమే. శరవేగముగా యుద్ధవిమానములు నావలు సైనిక శిక్షణములు ఆయుధ సామగ్రిని తయారు చేయుటలు కలుగ

గలవను మాటయు నిజమే. కాని కేవలము ఈ ఆశలమీదనే వారి ప్రజ్ఞలు పట్టిదలలు ఆధారపడి యున్నవనుకొనుట వెఱ్ఱి. ఇట్టి ప్రజ్ఞలు విశ్వాసములు ఒక జాతిలో ఉన్నవంటే, వారిలో తామేమో ఒక మహాధర్మమును నిర్వహించవలసిన బాధ్యత యున్నదనియు, ఆ ధర్మమును తాము అనాదినుండియు నిర్వహించు



హాలిఫాక్సు ప్రభువు

చున్నామనియు ఒక విశ్వాసముండి తీరవలెను. ఈ ధర్మమును అన్ని దేశములపట్లను బ్రిటిషు వారు తామెంతవరకు చక్కగా నిర్వహించుచున్నారు, ఎంతవరకు మానుచున్నారు, ఏ కారణములచేత మానుచున్నారు అనునవి వేరే ప్రశ్నలు. ఇంగ్లిషుజాతిలో అట్టి విశ్వాసమున్నదా లేదా యను ప్రశ్నకు ఆ ప్రశ్నలు వ్యతిరేక సమాధానము నీయజాలవు. అసలా విశ్వాసమే లేకుంటే బ్రిటిషు సామ్రాజ్యమిన్ని వందలయేండ్లు నిలచేదికాదు. ఈ యుద్ధములో చర్చిలు, లోధియను, హాలిఫాక్సు లోధియను మొదలగువారు చేయుచున్న ప్రకటనలవల్ల ఈ విశ్వాసము ఆ జాతిలో నెంత గాఢముగా పాతుకొని యున్నదో విశదము కాగలదు.

ఆధర్మమేది, ఆ విశ్వాసమేది యను ప్రశ్నలు ఎవరూ ఇప్పుడు వేయనక్కరలేదు. అదిఅందరకూ తెలిసినదే ప్రజాప్రభుత్వములను ప్రపంచదేశము లన్నిటియందు వర్తింపజేయుటయు, వ్యక్తులకు అభిప్రాయప్రకటనా స్వాతంత్ర్యమునిచ్చి వికసింపజేయుటయును, నిరంకుశత్వములను రూపు మాపజేయుటయును, ఆర్థిక వైజ్ఞానిక ఆధ్యాత్మికాభివృద్ధి కవకాశములను కల్పించుటయును వారి ఆశయములైనట్లుతోచుచున్నది. ఈ విశ్వాసము వారిలో నెలకొని యున్నన్నాళ్లు వారు పరాజితులుకారు.

## ప్రస్తుతపు బ్రిటను

విజేతఆఖరుకు పరాజితులవనీ మాననీ, ఇట్టి యుద్ధములు ప్రారంభమైతే ప్రజలలో మొట్టమొదట అనంతమగు బాధలుతప్పవు. బ్రిటిషు వారు అట్టి బాధలను నేడు ప్రపంచసౌభాగ్యము కొరకుపడుచునేయున్నారు. ప్రజలకు రాత్రిళ్లు నిద్రలు లేవు, పగళ్లు తీరుబాటులు లేవు. లండను ప్రజలకును, స్కాట్లండు, వేల్సు, ఇంగ్లాండుప్రజలకును, ఎప్పుడెవరి ప్రాణములుపోవును, ఎప్పు




నేడే వినండి!

శ్రీ జగదీశ్ ఫిలింస్ వారి

"విశ్వమోహిని" నుండి 5 రికార్డులు

లలిత ★ రాజరత్నం ★ నాగయ్య ★ మాస్టర్ శ్రీధర్ పాడినవి
"హెచ్ ఎం. వి వ్యాపారు లందరియొద్ద రికార్డులుదొరుకును

# హిస్ మాస్టర్స్ వాయిస్

దెవరియిల్లులేక యే చర్చి హాస్పిటలు సినిమా రంగము నాజీ బాంబులవల్ల కూలిపోవునో అని ప్రాణములు తల్లడిల్లుచు నేయున్నవి. సెంటుపాలు చర్చి చెక్కలైనది. బక్కింగాము పాలసుభాగములు బద్దలైనవి. ఎన్నో కాన్వెంటులు, చర్చిలు, ఆస్పత్రులు బాంబులకు గురియైనవి. సాధారణప్రజలు చీటికిమాటికి బాంబు ఘాతములనుండి తప్పించుకొనుటకై గంటలకొద్దీ గుహాలలో దాగొనవలసివచ్చుచున్నది. శిశువుల, మాతల, రోగుల, దీనుల, కార్మికుల మరణములు తలయెత్తుచున్నవి. 11 వ తేదీని ఒకే రాత్రియందు లండనుయొక్క 36 భాగములు నాజీ బాంబులకు గురియైనవి. మిడ్లండ్సు, లివరుపూలు ఈశాన్య, వాయవ్య, నైరుతీభాగములలోని నగరములు బాంబుదెబ్బలుతినుచున్నవి. ఇందువల్ల సామాన్యప్రజలలో శాంతికాని సౌఖ్యముకాని, లేకున్నది. కాని ఇంతమాత్రమున ప్రజలస్థైర్యవిశ్వాసములు, విజయవిశ్వాసములు, ఉత్సాహములు నశించినవా? అట్లు నశించుననియే హిట్లరు ఆశించి యీ మారణహోమమును ప్రారంభించినాడు. న్యూయార్కు జర్నలు విలేఖరి చెప్పినట్లు ఇది హిట్లరు యొక్క "ప్రథమ తప్పిదము". బ్రిటిషుప్రజల పరాక్రమము యీ దెబ్బలవల్ల తగ్గలేదు సరే గదా, వేయిరెట్లు పెరిగినది. వేలకొలదీ ప్రజలు ఇండ్లకప్పులు మేడచివరలుఎక్కి ఆకాశపథమునందు జరుగుచున్న అగ్నియుద్ధములను తిలకించుచు ధైర్యసాహసములు గ్రోలుచున్నారు. ఇది ప్రజల పరిస్థితి.

## బ్రిటిషు విమానబంధు

యుద్ధవైమానిక దళములయొక్క ప్రజ్ఞ చూస్తే అందరికీ ఆశ్చర్యముకాకమానదు. శత్రువు 200, 250, విమానదళములతోవచ్చి మేఘమండలములనుంచి లండను ప్రాంతముల మీద బాంబులువేస్తూవుంటే బ్రిటిషు విమానములు వారిని డీకొని, యెన్నో విమానముల నధఃపతితములగావించి, ఎందరో సారథులను చెరలలోపెట్టి, జర్మనీ కెంతో నష్టమునుగూర్చుచున్నారు. ఇంతవరకు జర్మనీవాడు కొట్టినది సాధారణ ప్రజలను, ఆస్పత్రులను, కార్మికుల ఇండ్లను, జీనసు, చాపలుమొదలైన చర్చిలనే కాని బ్రిటిషువారి సైనికశిబిరములనుగాని, ఆయుధపు కొటాదులనుగాని, పారిశ్రామిక కేంద్రములుగాని తాకనైనా తాకలేదు అవి అవిచ్ఛిన్నముగ తమ ప్రయత్నములో సాగించుకొనుచు, ఇంగ్లాండుయొక్క బలమును వృద్ధి చేయుచు శత్రువుల నెదిరించి వారికి నష్టము గూర్చుచునేయున్నవి.

కూలినయిండ్లు వెంటనే నిర్మింపబడుచున్నవి. నిలచిపోయిన కార్యములు వెంటనే ప్రారంభమగుచున్నవి. ప్రస్తుతం ఇంగ్లాండు చావుబ్రతుకుల సమస్యలలో కొట్టుకొనుచున్న మాట చర్చిలు ప్రబోధముప్రకారము నిజమైనను, చావు దూరమగుచున్నది, బ్రతుకు ధృవమగుచున్నది. అంటే, అది బ్రిటిషువారి కార్యోత్సాహశక్తికి విమానదళముయొక్క ధీరపరాక్రమశక్తికి నిదర్శనములుకావా? ఇదంతాలండనులోను, ఇంగ్లాండులోను జరుగుచున్న నేటి యుద్ధచరిత్ర.



చర్చిలు మంత్రి

అయితే బ్రిటిషువారు నేడు కేవలం స్వసంరక్షణా ప్రయత్నములలో మాత్రమే మగ్నులైయున్నారా? జర్మనీదేశమున్ను, ఏక్సిసు శక్తులు నిర్వ్యక్రిముగానున్నన్నాళ్లు బ్రిటనుకు బ్రతుకుమెట్లు ధృవము కాగలదు? బ్రిటిషు సామ్రాజ్యము నిలవవలెనంటే ఏక్సిసు శక్తులు మొక్కవోవవలెను. వారాక్రమించిన దేశముల ప్రజలకు తిరిగీ ఆశలు మొలచి జర్మనీ నెదిరించ బూనవలెను. ఇందుకై బ్రిటను నేడు సర్వసన్నాహములను చేయుచున్నది.

## జర్మనీ స్థితి

బ్రిటిషు విమానములు ప్రతి రాత్రియు జర్మనీపైని బెర్లినుపైని బాంబులువిసరుచున్నవి. అప్పుడప్పుడు ఆస్పత్రులకు ఇళ్లకుకూడా దెబ్బలు తగులుచున్నవి, వారిగురి యెంతసేపూ జర్మనుసైనిక శిబిరములు, విమాన శిబిరములు, మందుగుండు శిబిరముల విధ్వంసము మీదనే లగ్నమైయున్నది. జర్మనీలోకూడా ప్రజలకు శాంతిలేదు. సినీమాలు పెందలా తెరచి వేగము మూయుచున్నారు. 9 గంటలతో ఆటలుసరి. రాత్రి 11 గంటలతో హొటళ్లలో భోజనాలుసరి. బెర్లినునుంచి పిల్లలను దక్షిణ జర్మనీకి ఎగుమతి చేయుచున్నారు. ఒకొక్కప్పుడు రాత్రంతా రక్షణాలయములలో ప్రజలు దాగొనవలసి వచ్చుచున్నది. బ్రిటనులో ఎన్ని నాజీవిమానాలు శిథిలములగుచున్నవో అన్ని మరిన్ని జర్మనీలోనే శిథిలములగుచున్నవి. క్రొత్తవానిని నిర్మించుకొనుటకు హాలు చాలకున్నది. జర్మనీకికూడా చావుబ్రతుకుల సమస్య సందిగ్ధమైనది.

## ఆక్రమింపబడిన దేశములు

ఇంక జర్మనీ ఆక్రమించుకున్న దేశముల మాట చూతము ఫ్రాన్సుహాలండు, బెల్జియము, పోలండు నార్వే మొదలైన దేశములు కాలకర్మ వశమువల్ల జర్మనీకి ఓడిపోయినవేగాని, ప్రజాసమూహములు నాజీదాస్యమునకు మొగ్గకున్నారు. వారు పండించిన పంటలు, తయారుచేసిన పదార్థములు, వారి సంపదలు నాజీదళముల యుద్ధము నిమిత్తమై ఖర్చగుచున్నవి. వారికి నిద్రాహారములుకాని సుఖములుకాని లేవు. అవకాశం కుదిరితేచాలు బ్రిటనుప్రక్కకు దుముకుటకు వారు సిద్ధముగా వున్నారు. అయితే వారికి జెస్టాపో నవరంధ్రములు మూసి, వారి దేశములనిండా తన సైన్యములను, ఆయుధపు కొటార్లను నింపి రాత్రింపగళ్లు యుద్ధ

ప్రయత్నములో మునుగుచున్నది ఆ దేశములలోని సైనిక శిబిరములను, మందుగుండు కొటారులనుకూడా కొట్టనిదే, వారికి ముక్తి కాని శక్తికాని రాదు కనుక బ్రిటిషు విమాన దళములు ఆ ఫ్యాక్టరీలను శిబిరములను శిథిలము ఁ చేయుచున్నవి

## నౌకాయుద్ధ మింకా ప్రారంభం కాలేదు

ప్రస్తుతం ఫ్రెంచి హార్బరులన్నీ జర్మనీ వశమైయున్నవి. అతీరనగరములనుండి బాంబులను గురిచేసి ఇంగ్లీషుతీరముపైకి కాల్చి ఇంగ్లాండునోడిద్దామని జర్మనీ చూచుచున్నది ఇంగ్లీషువారుకూడ తమ తూర్పుతీర నగరములను దూరము గాపోయే మందుగుండ్ల తుపాకులతో నింపి సిద్ధముగా నుంచుకున్నారు ఇంగ్లీషు చానలుమీదుగా వచ్చే విమానములను అచ్చటిపడవలు గురిచూచి కాల్చుచున్నవి అప్పుడప్పుడీతీరమునుండి ఆతీరమునకును ఆ తీరమునుండి యీ తీరమునకును ఘోరమగు తుపాకులు ప్రేల్చబడుచున్నవి. తీరప్రాంతములన్నియు కంపించిపోవుచున్నవి బ్రిటిషువారి నావికాబలము చల్లగావున్నన్నాళ్లు, జర్మనీవారు పదాతులమూలంగాకాని, విమానములమూలంగాకాని, బ్రిటనుపై దండయాత్ర చేయజాలరు. బ్రిటిషువారి నౌకాశక్తి అప్రతిహతమైనది

జర్మనీ బ్రిటనుతో నౌకాయుద్ధమునకు బాహాటముగా దిగలేక వారి ప్రయాణికుల పడవలను, సామాను పడవులను మార్గమున నడిసముద్రములో సబ్మేరినులద్వారా ముంచుచూచుచున్నది బ్రిటిషువారుకూడా జర్మనీకి పదార్థములనుపంపించే ఇతర దేశస్థులపడవలను ముంచుచున్నారు. జర్మనీకి ఇతరదేశములనుండి దిగుమతులు తగ్గిపోయినవి. బ్రిటిషువారి వర్తకము శాంతిసమయములయందువలె చెక్కుచెదరకుండా సాగుచున్నది. ఇది బ్రిటను జర్మనీదేశముల నేటి యుద్ధచరిత్ర.

## హిట్లరు తొందర

ఈ విధముగా యుద్ధము కలకాలమును సాగజాలదు. ఇది పొడుగైన కొలదిని జర్మనీకి దండుగలెక్కువై, బలము తగ్గిపోయి. పీడితదేశములలో కాటకముపెరిగి విప్లవములు ప్రబలి, ఏ దేశమున కాదేశము తిరిగీ స్వతంత్రమగును ఇపటి బలము కాస్తా చల్లగా వుండగానే



దీపముండగానేఇల్లుచక్కబెట్టుకోవలెననుసూత్రమునవలంబించి జర్మనీ తన శక్తినంతటిని ధారపోయగలదు ఇటలీ దానికి మద్దత్తుగాఉండి వేగము యుద్ధమును పరిసమాప్తము చేయవలెనని తొందరచేయుచున్నది

ఇటలీకీ జర్మనీకికూడా ఇప్పుడు బాగా చమురుదరిద్రం పట్టుకున్నది చమురులేకుంటే ఫ్యాక్టరీలు, విమానములు—ఏవీకదలవు, రుమేనియా అయిరోపాకంతటికి చమురుకొరా

రు. దాని స్వాక్రమిస్తే చమురు దరిద్రం తీరిపో తుందని జర్మనీ ఆశ. రుమేనియా స్వాధీనమైతే తక్కిన బాల్కనురాజ్యములన్నీ లొంగవచ్చునని హిట్లరనుకున్నాడు. రుమేనియాను ఆక్రమించినాడు. తన కనుకూలమైన మిలిటరీ ప్రభుత్వమును స్థాపించినాడు బ్రిటిషు వారికి ఆ నూనె గనులయందు హక్కులున్నవి. వానిని కాపాడుటకు వారి ఉద్యోగస్థులక్కడ ఉన్నారు. కాని అశాంతి పరిస్థితులవల్ల 300 మంది బ్రిటిషువారు ఇస్థానబులు వెళ్లిపోయినారు. కాని రుమేనియా లొంగినంత సులువుగా బల్గేరియా గ్రీసు మొదలైనవి లొంగవు.

## భవిష్యత్తు

ఇప్పుడు టర్కీ పై పెద్ద భారమున్నది. గ్రీసు మొదలగు బాల్కను దేశములపైకి జర్మనీ దిగితే, టర్కీ, బ్రిటనుకూడా వారికి సహాయము చేయవలసియున్నది. టర్కీ 20 లక్షల సైనికులతో వారి తుపాకీ మొనలు జర్మను సైనుకులమీదికి గురిపెట్టి నిలుచున్నది. జర్మనీ టర్కీ నెదిరించినప్పుడు రష్యా ఊరకుంటుందో మానుతుందో చూడవలసియున్నది. రష్యా ఊరకుంటే టర్కీ యేమవుతుందో! టర్కీ ఓడితే, ఇతర మహమ్మదీయ రాజ్యములగతిసరి. టర్కీ దిగితే అవికూడా దిగుతవి. ఏది యెట్లాగున్నా ప్రస్తుతం టర్కీ బాల్కను రాజ్యములు, ఈజిప్టు సిరియా మొదలైన దేశములన్నీ ఒక గ్రాడుకట్టుకొని ఈనట్టెట ఈదవలసియున్నది. అవి అందుకు సిద్ధముగా ఉన్నవి. బ్రిటిషువారు వారందరికీ అభయహస్త మిచ్చియున్నారు.

అనగా వినగా బాల్కను రాజ్యాలోడితే, ఈజిప్టు స్వాధీనమైతే దక్షిణాఫ్రికా, మధ్యధరా సముద్రములంతా ఏక్సిసు అధికార్ల వశమై ఇటలీపంట పండగలదు. రుమేనియా ఆక్రమణ వ్యూహమంతా ముసలోని ప్రోద్బలమేనా అనిపించుతుంది.

## పంపకములు

రష్యా ఏమిటిచేస్తుంది అన్నది పెద్ద ప్రశ్న. రష్యాకు, జర్మనీకి మధ్య ఒక మోస్తరు ఒడంబడిక ఉన్నమాట నిజమేకాని, జర్మనీ చేస్తున్న ఆక్రమణముల కివ్వా దూరకుంటే, తరువాత జర్మనీ, తనమీదికే ఏకు మేకుకాదా? అందుకే రష్యా తన కేమీ అపాయములు రాకుండుటకై తన సైన్యములు ఆ సరిహద్దు ప్రాంతములలో నిలబెట్టుచున్నది. ఆఫ్ఘనిస్థానము పర్యంతమైన మధ్య ఆసియా ప్రదేశముపైని రష్యా మాట, బాల్కను రాష్ట్రములు మొదలుగాగల అయిరోపాయందెల్ల జర్మనీమాట, ఆఫ్రికాలో ఇటలీ మాట చెల్లేటట్లేర్పచుకుంటామని జర్మనీ రష్యాకు ఆశపెట్టుగట. కాని రష్యాకు ఇతర దేశాలకువలె భూతృష్ణలేదు గనుక ఈ ప్రయత్నము సాగదు.

ఇదంతా అయిరోపా, ఆఫ్రికా పంపకముమాట. తూర్పు ప్రాంతాలన్నీ ఇవి చూడజాలవు జపానుకు ఆఅధికారమును ఏక్సి

సు అధికారు లొప్పచెప్పినారు, జపాను అధికారమును మీాదలేసుకొొన నిశ్చయించుకున్నది. జపానుతూర్పు ప్రాంతములలో సర్వాధికారి యగుటకు అమెరికాఎన్నడును ఒప్పకోరు. అవతల చీనాకు, ఇవతల బ్రిటనుకు సహాయములనంపి జపాను నిజృంభణమును మూలమట్టము చేయవలయుననియే అమెరికా సంకల్పము. ఇందుకై అది బ్రిటిషువారితో అనేకవిధములయిన సంప్రదింపులు చేసుకొని తన హార్బరులను, నౌకాబలమును, మందుగుండు సామానులను దిట్టపరచుకుంటున్నది ప్రస్తుతము అది ప్రెసిడెంటు ఎన్నికలగోలలో మునిగియున్నదన్నమాట నిజమే. కాని ప్రెసిడెంటు ఎవ్వడైనా సరే, అమెరికాయొక్క సముద్రాధిపత్యమును, ఉత్తరార్ధగోళ సంరక్షణమును అతని కర్తవ్యమును కాకతప్పదు. అభ్యర్థులందరూ అల్లే ప్రకటించుచున్నారు బ్రిటనుకు వారియండ అశంకముగ నున్నది.

జపాను ఏక్సిసు అధివారులతో చేతులు కలుపుకొని తూర్పుప్రాంతములనప్పుడే దిట్టముచేసుకొొన చూచుచున్నది. కాని జపానుకు చీనా మ్రింగరాని మాత్రమైనది. అమెరికా బలవంతముగా ధనవంశముగా ఉన్నన్నాళ్లు చీనా జపానుకు లొంగదు. ఈలోగా యుద్ధములు చేస్తూవుండడం, తీరప్రాంతములను తీసుకుంటూ వుండడం, లోభూములకు పోలేక గింజుకుంటూ వుండడం జపాను అవస్థ. ఏక్సిసు అధికారుల దన్నుతనకుందని తెలిసి అమెరికా యుద్దములోనికి దిగదని జపాను మంత్రి ఊహించుచున్నాడు. కాని అమెరికాకు అసలు ఈ ఏక్సిసు పంపణీ నిధానమే నచ్చలేదు, కనుక అది ఏనాడో ఒకనాడు, ఆ అధికారవర్గము వారికి నిరోధముగాను బ్రిటను కనుకూలముగాను యుద్ధములోనికి దిగక తప్పదు అది యెంతవేగము దిగుతే అంత మంచిదని బ్రిటను ఆశించుచున్నది, దిగకుండా కాలయాపన చేయునుగాక అని జపాను దేవప్రార్థన చేయుచున్నది.

## హింసా అహింసా సిద్ధాంతములు

అది దిగడమో మానడమో తెలిమిలేదాకా రష్యా కిమ్మనుకుండా వున్నది. అది దిగితే, ఇదీదిగితే, ఇది నిజమైన ప్రపంచ యుద్ధమై, ప్రపంచ ప్రజలందరూ ఒక్కముహూర్తమున తుడుచుకొని పోవుటయో, లేక ప్రపంచ దేశాధికారులందరూ బుద్ధితెచ్చుకొని, అన్యాయాక్రమణముల నన్నిటునీ లిసర్జించుకొని, నీతిసూత్రములను జ్ఞాపకము చేసుకొని, గాంధీమహాత్ముని అహింసాతత్వమునకు బద్ధులై ప్రజలను సుఖపెట్టు, ప్రజాప్రభుత్వస్థాపనమునకు కంకణమున కట్టుకొనుటయో సివమో రవమో నిశ్చయమవుతుంది. అప్పుడందరూ అన్యధా శరణంనాస్తి అని గాంధీ సూత్రముల నవలంబిస్తారు, లేదా ఇటువంటి చిలిపి జట్టీలో ఇంకామునుగుతూ, ప్రపంచమంతయు నాగరీకతా మయము నరహత్యామయము అవుతూవుంటే చూస్తూపొల్గొంటూ వుంటారు.